
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 06 మార్చి 2025 | పేజీలు 8

ఏం తమాషా పడుతున్నావా..

# ఇంత నిర్లక్ష్యమా !

- స్టోర్స్ ఇంచార్జ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్
- సివిల్ సప్లయ్ స్టాక్ నిల్వలు తనిఖీ
- 'సూర్య' కథనానికి స్పందన


కావలిలో పెట్రేగుతున్న
రేషన్ మాఫియా !

కావలి, మేజర్‌న్యూస్ :

కావలి పట్టణలో 'పెట్రేగుతున్న రేషన్ మాఫియా' శీర్షికపై జాయింట్ కలెక్టర్ స్పందించారు. రేషన్ మాఫియా చేస్తున్న అక్రమాలపై మద్దూరుపాడులో ఉన్న సివిల్ సప్లయ్ గూడెంలను నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. స్టాక్ నిల్వల వివరాలు సక్రమంగా నమోదు చేయకపోవడం, కాగితాల్లో వివరాలు నమోదు చేసినట్లు చూపించడంతో గూడెం ఇంచార్జ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చిన సరుకు ఎంత ?బయటకు వెళ్లిన సరుకు ఎంతనేది రిజిస్టర్లలో నమోదు చేయకపోవడం ఏమిటని జేసీ ప్రశ్నించారు. అంతేకాకుండా అక్కడున్న వెయింగ్ మిషన్ వద్దకు వెళ్లగా.. అది పని చేయకపోవడం, దానికి సంబంధించిన విద్యుత్ అందించే త్రీపిన్ ప్లగ్ పని చేయలేదని చెప్పడంతో జేసీ ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం తమాషాలు పడుతున్నావా..?

-మిగతా 2లో



డీఈఓలు ఉపాధ్యాయులను
## వేధిస్తున్నారు

వివరాలు 3లో

శాసనమండలిలో పర్వత రెడ్డి ఫిర్యాదు

అమరావతి రాజధానిని

# అద్భుతంగా నిర్మిస్తాం

- ప్రపంచబ్యాంకు, ఎడిబి బ్యాంకు, హడ్కో నిధులతో రాజధాని నిర్మాణం
- రాజధాని విషయంలో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం
- కోర్టు అభ్యంతరాలు లేకుంటే భగత్‌సింగ్ కాలనీ ప్రజలకు పట్టాలిచ్చేందుకు చర్యలు
- నెల్లూరులో బీసీ భవన్, అంబేద్కర్ భవన్‌లను తిరిగి ప్రారంభిస్తాం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

ప్రపంచస్థాయి రాజధాని అమరావతి నిర్మాణానికి పెడుతున్న ఖర్చులో ఒక్క పైసా కూడా రాష్ట్ర ప్రజలపై భారం వేయడం లేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. బుధవారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి నారాయణ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు, కాలువలు, పెండిరగ్‌లో వున్న బీసీ, అంబేద్కర్ భవన్‌ల నిర్మాణాలు, ప్రధాన కూడళ్లు, అండర్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్‌ల వద్ద

-మిగతా 2లో

రూ.వేలల్లో వేతనాలు.. విధులకు

# పంగనామాలు



- నిత్యం ఇద్దరే విధులకు హాజరు
- మిగిలిన వారు కావలి నుండే విధులు
- ఇదీ ఉదయగిరి ఆర్‌అండ్‌బీ కార్యాలయం తీరు

ఉదయగిరి, మేజర్‌న్యూస్ :

ఆ కార్యాలయంలో కొందరు నెలకు రూ.లక్షల్లో, మరికొందరు రూ.వేలల్లో వేతనాలు పొందుతున్నారు. అయితే యదేచ్ఛగా విధులకు పంగనామాలు పెడుతూ కార్యాలయం వైపు కన్నెత్తి చూడడంలేదు. కార్యాలయానికి ఎప్పుడు వెళ్లినా ఇద్దరు రికార్డు అసిస్టెంట్లు మాత్రమే విధుల్లో ఉంటారు. మిగిలిన సిబ్బంది ఎక్కడా అని అడిగితే వారు నీళ్లు నములుతారు. ఉదయగిరి ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో

-మిగతా 3లో

సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన

## ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. ఎంపీ వేమిరెడ్డిని ఆప్యాయంగా పలకరించారు.

జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని

# బలోపేతం చేయండి



- విక్రమ సింహపురి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కొరత
- ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయోగం
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్
- నూతన కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

గత ప్రభుత్వ అనాలోచితంగా తీసుకొచ్చిన జీవో 42 కారణంగా నెల్లూరు జిల్లాలో దశాబ్దాల చరిత్ర కలిగిన ఎన్నో ఎయిడెడ్ కళాశాలలు మూతపడ్డాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం ఆమె శాసన సభలో

-మిగతా 3లో

# మెడికవర్‌లో పునరావాస కేంద్రం

- చికిత్స తర్వాత రోగి త్వరగా కోలుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు
- కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** చికిత్స అనంతరం రోగి త్వరగా కోలుకునేందుకు వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన పునరావాస కేంద్రం నెల్లూరులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఏర్పాటైంది. హాస్పిటల్ ప్రాంగణంలోనే పునరావాస కేంద్రాన్ని మొట్టమొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్ ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డితో కలిసి బుధవారం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ప్రారంభించారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ విలేకరులతో మాట్లాడుతూ.. నెల్లూరులో మొట్టమొదటి సారిగా కార్పొరేట్ స్థాయిలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైద్యుల పర్యవేక్షణలో కొనసాగే ఈ కేంద్రం చికిత్స పొందిన రోగులు త్వరగా కోలుకునేందుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు రెడ్డి మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో ఇప్పటి వరకూ ఏ హాస్పిటల్ కూడా పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. మొట్ట మొదటి సారిగా మెడికవర్ హాస్పిటల్ ఏర్పాటు చేసినందుకు గర్వంగా ఉందన్నారు. చికిత్స పొందుతున్న, పొందిన రోగులకు ఈ కేంద్రం సంరక్షణగా ఉంటుందని, రోగి శారీరక, మానసిక సామర్థ్యాన్ని తిరిగి పొందేందుకు వంద శాతం దోహదపడుతుందని తెలియజేశారు. క్యాన్సర్ లాంటి కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల నుండి ప్రజలు త్వరగా కోలుకునే విధంగా ఈ పునరావాస కేంద్రంలో అనేక సౌకర్యాలు, పరికరాలు అందుబాటులో ఉన్నాయని, స్ట్రోకులు, వెన్నెముక సమస్యలు వచ్చే అవకాశం ఉన్నవారికి ఈ కేంద్రం ద్వారా అవి రాకుండా నిరోధించే నిరోధించే అవకాశం ఉందని డాక్టర్ ధీరజ్ రెడ్డి, డాక్టర్ బింధురెడ్డి వెల్లడించారు. ఫిజియో థెరపి, స్పీచ్ థెరఫి కూడా ఈ కేంద్రంలో ఉందన్నారు. ఈ పునరావాస కేంద్రంలో రోగిని 24 గంటలూ పర్యవేక్షించేం దుకు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటా రని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను డాక్టర్ ధీరజ్‌రెడ్డి, డాక్టర్ బింధు రెడ్డిలు సత్కరించారు. కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, నర్సింగ్ హెడ్ శైలజ, మార్కెటింగ్ హెడ్ సతీష్, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు.





## ఏం తమాషా పడుతున్నావా.. ఇంత నిర్లక్ష్యమా !

(మొదటి పేజీ తరువాయి)

నేను వస్తున్నానని తెలిసి కూడా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తావా.. అంటూ మండిపడ్డారు. గూడం ఇంచార్జీపై చర్యలు తీసుకోవాలని ఏవోను ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి కావలి పట్టణంలోని గాయత్రి నగర్‌లో ఉన్న 8వ నంబర్ రేషన్ డీలర్ దుకాణంలో జేసీ తనిఖీలు చేశారు. ఉన్న స్టాక్, బయటకు వెళ్లిన స్టాక్ వివరాలు పరిశీలించారు. ఈ రేషన్ దుకాణం నుంచి ఎండియూ ఆపరేటర్ తీసుకెళ్లిన వాహనాన్ని తనిఖీ చేశారు. అక్కడ స్టాక్ వివరాలు తెలుసుకున్నాడు. అప్పటికే సుమారు 100కు పైగా కార్డులకు బియ్యం ఇచ్చినట్లు ఆపరేటర్ తెలపడంతో ప్రతి కార్డుదారునికి బియ్యం అందాయా..లేదా.. అని స్టేట్‌మెంట్ రికార్డు చేయాలని సివిల్ సప్లయ్ కావలి డిప్యూటీ తహసిల్దార్‌ను జేసీ ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. రేషన్ బియ్యం, సరుకులు పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ విజయమ్మ, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగలేదు



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకునట్ల, మాస్ కాపీయింగ్ జరిగేదానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే వారి దగ్గర అధిక మొత్తంలో నగదు వసూలు చేసి ఉన్నత అధికారులు కూడా ఈ నగదులో భాగం ఉన్నట్లు ఇటీవల పత్రికల్లో వచ్చిన వార్తల పైస్పందించి బుధవారం కావలి ఇన్విజిలేషన్కు వచ్చిన డిఈఓ రావు బాలాజీ పాత్రికలతో మాట్లాడుతూ.. ఎక్కడ కూడా విద్యార్థుల దగ్గర నగదు పాల్పడినట్లు రుజువు చేస్తే తప్పక వారిపై చర్యలు తీసుకుంటామని సాక్షాలు లేకుండా ఏం చేయగలమని డీఈవో తెలిపారు. కావలికి వచ్చిన డీఈఓ బుధవారం ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల జరుగుతున్న నాలుగు కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడ ఇన్విజిలేషన్, సిట్టింగ్ స్క్వాడ్ ఇలా ఈ 5 సెంటర్లలో ఉంటారని, వారు పరీక్షలు రాస్తున్న వారిపై నిఘా ఉంచుతారని, ఎక్కడ కూడా మాల్ కాపీకి పాల్పడలేదని, జరగబోవు పరీక్షల్లో కూడా కట్టుదిట్టమైన ఏర్పాటు చేసి ఇదేవిధంగా జిల్లా మొత్తం కూడా పరీక్షలు నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నామని తెలిపారు. ఓపెన్ ఇంటర్ రాసే వారి నుంచి ఎవరైన నగదు వసూలు చేసినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

---

# అమరావతి రాజధానిని అద్భుతంగా నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పెయింటింగ్‌లు, పారిశుద్ధ్యం, మెప్మా కార్యక్రమాలు మొదలైన అంశాలపై ఆయాశాఖల అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలకు కేటాయించిన పనులను వేగంగా పూర్తిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ప్రపంచ స్థాయి రాజధాని అమరావతి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల డబ్బును వినియోగించే ప్రసక్తే లేదని, రాజధాని నిర్మాణానికి సీఎం చంద్రబాబు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు మంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి సేకరించిన 5వేల ఎకరాల్లో సుమారు 1200 ఎకరాలను అంతర్జాతీయ, జాతీయస్థాయి విద్యాసంస్థలు, పాఠశాలలు, పరిశ్రమలు నెలకొల్పేందుకు కేటాయించినట్లు చెప్పారు. రాజధానిలో మిగిలిన భూమిని అన్ని వసతులు కల్పించి మంచి ధరకు విక్రమించి ఆ డబ్బునే రాజధాని నిర్మాణానికి వినియోగించేలా, రాజధానికి చేసిన అప్పులు తీర్చేలా సీఎం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాజధాని నిర్మాణానికి 64వేల కోట్లకు పరిపాలన ఆమోదం లభించగా, 50వేల కోట్లకు అధికారులు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు అపార అనుభవంతో అద్భుతంగా రాజధానిని డిజైన్ చేశారని, హడ్కో, ఎడిబి బ్యాంకు, ప్రపంచబ్యాంకు నిధులను సమీకరిస్తూ రాజధాని నిర్మాణానికి ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో రాజధానికి 6వేల కోట్ల కేటాయించామని, ఇంకా అవసరమైతే నిధులు ఇస్తామని సీఎం చెప్పారని చెప్పారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవన్న మంత్రి, ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రకారమే ముందుకెళ్తున్నామని, గత



ప్రభుత్వంలాగా నిధులను మళ్లించడం లేదని చెప్పారు. రాజధాని విషయంలో ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని ప్రాంతంలో జడ్జిలకు నిర్మిస్తున్న భవనాలకు చదరపు అడుగుకు ఒక పత్రికలో రూ.10వేలు ఖర్చు చేస్తున్నట్లు ప్రచురించారని, అయితే తాము రూ.4600తో నిర్మిస్తున్నామని, సిసి కెమెరాలు, ఫర్నీచర్‌కు కొంత పెరిగే అవకాశం వుంది తప్ప రూ.10వేలు ఖర్చు చేస్తున్నామని ప్రచురించడం వాస్తవం కాదన్నారు.

గత ప్రభుత్వంలో పేదలకు ఒక సెంటు భూమి ఇస్తే తాము రెండు సెంట్లు భూమి ఇస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి స్పష్టం చేశారు. నెల్లూరు 54వ డివిజన్ భగత్‌సింగ్‌కాలనీలో పెన్నా బ్రిడ్జి వల్ల ఇళ్లు కోల్పోయిన వారికి కోర్టు నుంచి చట్టపరంగా అభ్యంతరాలు లేకపోతే అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి చెప్పారు. ఏయే డివిజన్‌లలో పట్టాలు ఇవ్వాలో అందరికి పట్టాలు ఇస్తామని చెప్పారు. భగత్‌సింగ్‌కాలనీలో పట్టాలు ఇచ్చేందుకు ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో స్టడీ చేసి సర్వే చేయమని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు.

గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఆగిపోయిన బీసీ భవన్, అంబేద్కర్ భవన్ తిరిగి పున:ప్రారంభిస్తామని, బడ్జెట్ మంజూరు కోసం ఆయాశాఖల మంత్రులతో మాట్లాడినట్లు మంత్రి వెల్లడిరచారు. నగరంలో దోమలు లేని నగరంగా చేయడానికి రామిరెడ్డికాలువ, ఉయ్యాలకాలువకు శ్లాబు వేస్తామని, వీటికోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, తాగునీటికి 165కోట్లు నిధులు త్వరలో మంజూరు కానున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నగరంలోని అన్ని పాఠశాలల్లో అత్యాధునిక ఆటవస్తువులు ఏర్పాటుచేస్తున్నామని, విఆర్ స్కూల్‌ను మోడల్ స్కూల్‌గా తిరిగి ప్రారంభిస్తామని, నగరంలోని సర్వేపల్లి, జాఫర్ సాహెబ్ కాలువ కట్టలు, మురికివాడల పిల్లలకు ఇందులో అడ్మిషన్లు కల్పించి ఉచితంగా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించి విఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ఈనెల 15 నుంచి స్కూల్ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. నగరంలో ఒక్క స్కూల్‌ను కూడా మూసే ప్రసక్తే లేదని, ఏవైనా గత ప్రభుత్వం మూసివేసి వుంటే వాటిని తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో స్వీపింగ్ యంత్రాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. స్వీపింగ్ మిషన్లు, కాంపాక్టర్లు అందించి అన్ని నగరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి మంత్రి నారాయణ అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అంబేద్కర్‌భవన్, బీసీ భవన్‌ను తిరిగి ప్రారంభించేలా ఆయాశాఖల మంత్రులతో మాట్లాడి పనులు మొదలయ్యేలా చర్యలు చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. నగరంలో ఇరిగేషన్ పనులు, ఆర్అండ్‌బి రోడ్లు, పెయింటింగ్స్, శానిటేషన్ పనులను ఒక నిర్దిష్ట కాలపరిమితిలోగా పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలిస్తూ, నగర సమగ్రాభివృద్ధికి మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో నెల్లూరు ఆర్డీవో వంశీకృష్ణ, అడిషనల్ కమిషనర్ వై.ఓబులేసు నందన్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి ఎస్ఈలు దేశ్‌నాయక్, గంగాధర్, బీసీ, ఎస్సి వెల్ఫేర్ అధికారులు వెంకటలక్ష్మి, శోభారాణి, మెప్మా పిడి రాధ, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు జమ

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లాలో పక్కాగా భూముల రీ సర్వే ప్రక్రియ చేపడుతున్నాం
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**మనుబోలు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర కల్పించి 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం మనుబోలు మండలం పిడూరు, మనుబోలులో జిల్లా కలెక్టర్ పర్యటించారు. తొలుత పిడూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రీ సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ.. రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా.. మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా.. ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ కూడా రీసర్వే పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మనుబోలు తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రీ సర్వే దర ఖాస్తులను పరిశీలించారు. అనంతరం మనుబోలు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తేమ శాతాన్ని ఎలా నిర్ధారిస్తారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించి, సకాలంలో డబ్బులు పొందాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. రైతులందరూ ధాన్యం ధర నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మరోసారి సూచించారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి జాయింట్ కలెక్టర్ నిరంతరం వీటిని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నదాతలకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో 33 గ్రామాల్లో భూముల రీ సర్వే చేపడుతున్నామని, పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారించేందుకు రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీసర్వే సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట మనుబోలు తహసిల్దార్ సుబ్బయ్య, డీటీ మంజుల, ఏవో జహీర్, ఆర్ఐ శ్రీకాంత్, వీఆర్ఓ శ్రీనివాసులు, సర్వేయర్ సోనియా తదితరులు ఉన్నారు.

# ఐ లవ్ నెల్లూరుని విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్తాం

## రాష్ట్రంలోనే నుడా ను నెంబర్ వన్‌గా చేస్తా : నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు చెరువు మీద ఎన్టీఆర్ నెక్లేస్ ఘాట్ నిర్మించే అదృష్టం తనకు దక్కిందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం నుడా చైర్మన్ తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో ఐ లవ్ నెల్లూరు అనే భావన కలిగేలా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి నారాయణ సహకారంతో నుడాను నెంబర్ వన్‌గా గతంలో తీర్చిదిద్దానని, పేద ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా ఆహ్లాదకరమైన పార్కులను నిర్మించామని గుర్తు చేశారు. పుట్టిన నేల కోసం ఏదో ఒకటి చేయాలనే తపన తనలో ఉందని, అందుకే ఎన్టీఆర్ నెక్లేస్ ఘాట్‌లో ఐ లవ్ నెల్లూరు బోర్డు ఏర్పాటు చేశానన్నారు. ఇప్పుడు అదే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నామన్నారు. జిల్లాలో ఉండే ప్రజా ప్రతినిధుల సహకారంతో నుడాను అభివృద్ధి చేస్తామన్న అయన.. తిక్కన సోమయాజీ దగ్గర నుంచి పుచ్చలపల్లి సుందరయ్య, పొనకా కనకమ్మ వంటి మహనీయులను గుర్తు చేసేలా వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని దుకాణాలు, షాపింగ్ మాల్స్, కాలేజీ, ప్రభుత్వ ఆఫీస్‌ల వద్ద ఐ లవ్ నెల్లూరు బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు కోటంరెడ్డి తెలిపారు. నెల్లూరోళ్లకు ప్రాంతీయ అభిమానం ఎక్కువగా ఉంటుందని, అందుకే ఈ బోర్డులు ఏర్పాటు చేయమని కోరుతున్నామన్నారు. నెల్లూరుని శుభ్రంగా ఉంచుకుందామనే భావన అందరిలోనూ రావాలనేదే తన అభిమతం అని వివరించారు. క్లిన్ అండ్ గ్రీన్‌లో, అభివృద్ధిలో నుడాను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కొన్ని ఆఫీస్‌లకు, ప్రభుత్వ స్కూల్స్‌కి నుడా తరపునే బోర్డులు స్పాన్సర్ చేస్తామని తెలిపారు. ఎం ఐజీ లేవుట్స్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆ లేవుట్స్ లో తాగునీరు, కరెంట్, రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఆనంద్, మంత్రి నారాయణ సహకారంతో నుడా తర పున ఎక్కువ ఎంఐజీ లేవుట్స్ వేస్తున్నామని, తక్కువ ధరకే ప్రజలకు మంచి ప్లాట్స్‌ని అందు బాటులోకి తెస్తామన్నారు. నెల్లూరు సిటిలో ట్రాఫిక్ తగ్గించేలా ఆత్మకూరు బస్టాండ్‌ని వేరే చోటుకు మారుస్తామని, మంత్రి నారాయణ ఆలోచనలు కూడా అవే అన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉండేందుకు అవసరమైతే తానే చీపురు పట్టుకుని రోడ్డు మీదకి వస్తానని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పులు ఇక నుడాలో జరగవని, జరగనివ్వనన్నారు. నుడా పరిధిలో ఇప్పటికే అక్రమ లేఔట్లు గుర్తించామన్నారు. నుడా పరిధిలో అక్రమ లేఔట్లు ఉంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్‌రాజు పాల్గొన్నారు.



## రూ.వేలల్లో వేతనాలు విధులకు

# పంగనామాలు..

(మొదటి పేజీ తరువాయి)



ఒక డీఈ, ఇద్దరు ఏఈలు, ఒక సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ముగ్గురు రికార్డు అసిస్టెంట్లు, 12 మంది గ్యాంగ్ మజూర్ కూలీలు ఉన్నారు. అయితే అధికారులు, ఉద్యోగులు ఇక్కడ వేతనాలు పొందుతూ, కావలిలో విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కార్యాలయం పరిధిలో సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, వరికుంటపాడు, మర్రిపాడు, వింజమూరు మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల్లో ఏదైనా సమస్య తలెత్తితో అధికారికి చెపుకునేందుకు కార్యాలయానికి వస్తే రికార్డు అసిస్టెంట్లే దిక్కవుతారు. ఇటీవల ఆయా మండలాల్లో రూ.లక్షల్లో రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టినా అంతా గ్యాంగ్ మజ్దార్ కూలీల పర్యవేక్షణలోనే జరిగినట్లు సమాచారం. ఈ విషయమై ఆర్ అండ్ డీఈ మదన్ కు మార్పు వివరణ అడిగేందుకు ప్రయత్నించగా ఫోన్ పని చేయలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఉద్యోగులు విధులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# డీఈఓలు ఉపాధ్యాయులను వేధిస్తున్నారు

## శాసనమండలిలో పర్వత రెడ్డి ఫిర్యాదు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** డీఈఓలు ఉపాధ్యాయులను పెడుతున్న ఇబ్బందులు, చేస్తున్న అవినీతి గురించి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం శాసనమండలి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఆదారాలను ఇవ్వడంతోపాటు విచారణ చేయాలని శాసన మండలిలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమాయక టీచర్లకు, సిబ్బందికి సంబంధిత డీఈవోలు చిన్న చిన్న కారణాలతో విపరీతంగా మెమోలు ఇస్తున్నారని చెప్పారు. స్వలాభం కోసం విపరీతంగా వారిని వేధిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇందులో అనేకమందిని అకారణంగా సస్పెండ్ చేసి ఇబ్బంది పెట్టారు.. పెడుతున్నారన్నారు. ఈ సమాచారన్ని జిల్లాల వారీగా తెప్పించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనేకానేక మంది డీఈఓ, ఎంఈఓ ఆఫీసులలో అనధికార వ్యక్తుల ప్రమేయం ఎక్కువై ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఆరోపించారు. ప్రధానంగా ఎప్పుడూ లేని విధంగా ఇటీవల ఎమ్మెల్యేల యొక్క రాజకీయ పార్టీ ఆఫీసులలోనే డీఈఓ, ఎంఈఓలు సమీక్షా సమావేశాలు నిర్వహించి రాజకీయ నాయకులు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారు. తద్వారా ప్రజలలో, ఉపాధ్యాయులలో తీవ్ర అసహనం కలుగుతుందన్నారు. దీనిపై నివేదికలు తెప్పించుకోగలరని కోరారు. ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపుతోపాటు తనిఖీలు పేరుతో డీఈఓల అవినీతి పెరిగిపోయిందని, ప్రైవేట్ స్కూల్స్ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. నాలుగు అంశాల మీద రాష్ట్రస్థాయిలో ఎంక్వయిరీ చేయించి, సరైన నివేదిక తెప్పించుకొని తప్పు చేసిన వారి మీద చర్యలు తీసుకొని విద్యావ్యవస్థ పవిత్రతను కాపాడాలని కోరారు.

# జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయండి



(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని పలు విద్యా సంబంధ సమస్యలను ప్రస్తావించారు. నెల్లూరు జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల మాత్రమే ఉందని, పురుషుల డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలల్లో చదవడం పేద విద్యార్థులకు భారంగా మారిందన్నారు. చాలా డిగ్రీ కళాశాలలో హిస్టరీ, ఎకనామిక్, కామర్స్ లాంటి ఆర్ట్స్ విభాగాలు లేకపోవడంతో గ్రూప్-1 లాంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సమస్యగా ఉందని ఆమె సభ దృష్టికి తెచ్చారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదని, విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మా కళాశాలలకు అనుమతులు వచ్చినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏర్పాటు కాలేదన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఆమె విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ని కోరారు. టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దాదాపు 2 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసించే విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆమె అభ్యర్థించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. త్వరలోనే ఉన్నత విద్యారంగంలో సమూల మార్పులు చేసి సంస్కరణలు తీసుకొస్తామన్నారు. చాలా చోట్ల ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ కళాశాలలను ఇండస్ట్రీలలో అనుసంధానం చేసి కొత్త కళాశాలల ఏర్పాటుతో పాటు అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు సైతం ఎయిడెడ్ కళాశాల నుంచే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎయిడెడ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది నియామకాలను చేస్తామని హామీ ఇచ్చారు.

# దొంతాలి, పెద్ద చెరుకూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు దొంతాలి, పెద్ద చెరుకూరు గ్రామం సందర్శించి పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమోహన్ మాట్లాడుతూ.. రైతుల ఉద్దేశించి నెల్లూరు రూరల్‌లో నాలుగు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉన్నాయని సౌత్ మోపూరు, కాకుపల్లి 2 మాదరాజు గూడూరు, పెద్ద చెరుకూరు, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్నారని ఈ కొనుగోలు కేంద్రం నందు రైతులు వారి ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలియజేశారు. మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలకి 2320 రూపాయలు చొప్పున పుట్టి 19,720 రూపాయలు రైతుకు 48 గంటల లోపల అందజేయ పడుతుందని తెలియజేశారు. కొనుగోలు చేయవలసిన రైతులు గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు గల వ్యవసాయ సహాయకుల ద్వారా షెడ్యూలింగ్ చేసుకోవాలని తెలియజేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ.. మండలంలో ఇంకను రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపి ఉన్నామని తెలియజేశారని ఆమంచర్ల, కొండ్లపూడి అని, వరి కోతకు రెండు రోజులు ముందు రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించి షెడ్యూల్ చేసుకుని ఎడల వారం రోజులు లోపల కొనుగోలు కేంద్రంలో తెలుసుకోవచ్చుని తెలియజేశారు.

# పెద్దరెడ్ల మోసం.. భూముల కోసం గిరిజనుల పోరాటం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం సర్వేపల్లి పంచాయతీ లింగంగుంట గిరిజన కాలనీ వాసులు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. ప్రభాకర్ రెడ్డి, కోదండరెడ్డి భూముల పేరుతో నమ్మించి మోసం చేశారని వారు ఆరోపిస్తున్నారు.

**పట్టాలిచ్చి వంచించిన అధికారులు :** 6.21 ఎకరాల భూమి చూపించి, సర్వే చేయించిన తర్వాత గిరిజనులు అక్కడ గుడిసెలు వేసుకున్నారు. అయితే కొద్ది రోజులకే భూమి తమదని ఒకరు కేసు వేశారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములే అంటూ పట్టాలు చూపించినా, పోలీసులు పట్టించుకోలేదు.

**కోర్టు కేసులంటూ మోసం :** తదుపరి న్యాయపోరాటానికి ప్రతి ఒక్కరు రూ.10వేలు ఇవ్వాలని ప్రభాకర్ రెడ్డి చెప్పాడని గిరిజనులు ఆరోపిస్తున్నారు. వేలిముద్రలు, సంతకాలు తీసుకుని అసలేం జరిగిందో అర్థం కానీయకముందే మోసపోయామని వాపోతున్నారు. న్యాయం ఎవరిచ్చేది. ప్రభాకర్ రెడ్డి, కోదండరెడ్డి ఇప్పుడు తమకేం సంబంధం లేదంటూ చెబుతున్నారు. తమ అసలు పట్టాలు తిరిగి ఇచ్చి, న్యాయం చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

# అక్కయ్య గారి అంత్యక్రియలకు మాజీ మంత్రి కాకాణి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామపంచాయతీ ఆర్కాటి పాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కయ్య గారి అంకయ్య మాతృమూర్తి అక్కయ్య గారి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక గ్రామం నందు అంత్యక్రియలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా అక్కయ్య చిత్రపటానికి మాజీ మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులైన అక్కయ్య అంకయ్యతోపాటు బాబు, పోలయ్య తదితరులను మాజీ మంత్రి పరామర్శించి ఓదార్చారు. ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె మరణం చాలా బాధాకరమైన అంశమని తెలియజేశారు. అక్కయ్య గారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని మాజీ మంత్రి కాకాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు రాగాల వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు నెల్లూరు శివ ప్రసాద్, కట్ట సుబ్బయ్య, సిహెచ్ రమణయ్య, వెంకటేశ్వర్లు, పోలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తాం



## జనసేన నాయకులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలు స్వీకరించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని బాధితులకు భరోసా కల్పించి త్వరలోనే న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, స్టేట్ జాయింట్ సెక్రటరీ సుందర్ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, మార్కెట్ సురేష్, అనిల్, రవికుమార్, రాజేష్, బత్తుల శ్రీకాంత్, వీర మహిళలు (నందిని, ప్రసన్న, వరలక్ష్మి, రేణుక,) జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# నెల రోజుల శ్రీవారి హుండీ ఆదాయం రూ.4,12,510



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు సంబందించిన హుండిల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణయ్య, హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా ఎంవిఎస్ చౌల్ట్రీ కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి మరియు దేవస్థాన మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి హాజరు హాజరయ్యారు. హుండి లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కావలి బ్రాంచ్ మేనేజర్ ఎ.లక్ష్మి నారాయణ, బ్యాంకు సిబ్బందితోపాటు వివిధ సేవా సంస్థ సభ్యులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.రాధాకృష్ణయ్య మాట్లాడుతూ.. 36 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.4,12,510 వచ్చినట్టు తెలియజేశారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ దినోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆత్మకూరు ఐసిడిఎస్ సీడీపీఓ ఆదేశాల మేరకు సూపర్వైజర్ పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాల గురించి వివరించారు అలాగే పోషకాహార లోపం వలన వచ్చే అనర్థాల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి మహిళల హక్కులు చట్టాల గురించి వివరించారు అలాగే కిశోర బాలికలకు అత్యవసర ఫోన్ నెంబర్ల పై అవగాహన కల్పించారు ఈ మేరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ అంగన్వాడి కార్యకర్తలు కే విజయలక్ష్మి సుశీలమ్మ ఇందిరా సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# పాఠశాలను విలీనం చేయవద్దని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉర్దూ బాలికల ప్రాథమిక పాఠశాలను నార్త్ పాఠశాలలో విలీనం చేయవద్దని బుధవారం పీఎంసీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో-2 శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో అవసరమైన తరగతి గదులతోపాటు విశాలమైన క్రీడా స్థలం ఉందన్నారు. ఉర్దూ పాఠశాల కావడంతో మరో పాఠశాలలో విలీనం చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. గతంలో రెండు దఫాలుగా విలీనం చేయవద్దని వినతిపత్రాలు సైతం అందజేశామన్నారు. తమ పాఠశాలను విలీనం చేయ కుండా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి యథావిధిగా కొనసాగించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్పందించిన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకొంటామన్నారు.

# పీటర్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావాలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లో పెట్రపాల్ క్రిస్టియన్ మినిస్ట్రీ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం పీటర్ పాల్ మినిస్ట్రీ కన్వీనర్ దేవర కొండ పెట్రోల్ జన్మదిన సందర్భంగా ఏరియా వైద్యశాల సకారంతో ఏడవ మెగా రక్తదాన, వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి కూడా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో యువత, ట్రాన్స్ జెండర్లు, పాస్టర్లు అధిక సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. స్థాపకులు దళిత గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ దేవరకొండ సుధీర్ బాబు తన జన్మదినంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్లకు నిరుపేదలకు వస్త్ర దానం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ.. పీటర్పాల్ మినిస్ట్రీ ద్వారా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలతోపాటు వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. నిరుపేదలకు వైద్యం అందించేందుకు ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉండి ఈ మినిస్ట్రీస్ ద్వారా నూతనంగా ఉచిత వైద్యశాలను ప్రారంభించామని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే యువత రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. అలాగే రక్తదానం ఒకనికి ప్రాణదానం చేసినట్టు ఉంటుందని ప్రతి ఒక్కరు కూడా రక్తదానాన్ని ఇచ్చేందుకు యువత ముందుకు రావాలని తెలిపారు. అలాగే దేవుని కృప కటాక్షములతో రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా విస్తరింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ క్యాంప్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయరాణి పాడేటి దామస్, పీటర్ పాల్ మినిస్ట్రీస్ సభ్యులు జైపాల్, ప్రభుదాస్ ఏసుబాబు, కృపారావు, ఇమ్మానియేల్, కలికి రాజేంద్ర, నెల్లూరు క్రిస్టియన్ నాయకులు బర్నబాస్, ఇరందురు సురేంద్ర, వై.టి.రవి మినిస్ట్రీస్ సభ్యులు స్థానిక ప్రజలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి నిర్వచనం కూటమి ప్రభుత్వం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కుటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటూ ప్రతి గ్రామంలో అభివృద్ధి పనుల్లో ముందుకు వెళుతుందని జలదంకి మండలం జనసేన నాయకులు పేర్కొన్నారు. బుధవారం జలదంకిలోని అరుంధతి వాడలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చేపట్టారు. ఈ సందర్భంగా జలదంకి జనసేన నాయకులు తోట మురళి, నిమ్మలపల్లి రామ్ చైతన్యాలు సీసీ రోడ్ల నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు సర్వ వేగంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు, వైద్య సేవలను పేద ప్రజల ఇళ్ల వద్దకే అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో రహదారులు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు కూడా గమనించాలన్నారు. జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# 7న టౌన్ ప్లానింగ్ ఆర్‌డీడీ శిక్షణ సమావేశం : సిటీ ప్లానర్ పద్మజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రాంతీయ సంచాలకులు పట్టణ ప్రణాళికా విభాగం, గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ శుక్రవారం నాడు నెల్లూరు నగర పాలక సంస్థతో పాటు ఆత్మకూరు, కావలి, బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరు నగర పంచాయతీల పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది, వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టీపీలకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం సిటి ప్లానర్ పద్మజ ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఉదయం 10 గంటలకు జరగనున్న శిక్షణలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్దేశించిన వివిధ మార్గదర్శకాలపై అవగాహన సదస్సు కల్పించనున్నారని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగంలో నూతన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకునేందుకు లైసెన్స్ డ్ సివిల్ ఇంజనీర్లు, బిల్డర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ, ఇతర నగర పంచాయతీల కమిషనర్లు తమ పరిధిలోని పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది, ఎల్‌టీపీలు శిక్షణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సిటీ ప్లానర్ సూచించారు.

## మాజీ ఎమ్మెల్యేని కలిసిన మత్స్యకార నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంకు చెందిన వైఎస్ఆర్సిపి మత్స్యకార నాయకులు మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని బెంగళూరుకి వెళ్లిన మత్స్యకారులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం కొద్దిసేపు కావలి నియోజకవర్గంలో రూరల్ మండలంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు సమస్యలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అనంతరం రాబోయే రోజుల్లో మరల వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధైర్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.

## దుర్గా ప్రసాద్‌కు డాక్టరేట్



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నార్త్ రాజు పాలెం, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగంలో వెర్బల్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా విధులు నిర్వహిస్తున్న డి.దుర్గాప్రసాద్ రావ్‌కి డాక్టరేట్ లభించింది. జేమ్స్ బాల్విన్స్ నావెల్స్ ఎ స్టడి ఇన్ థిమాటిక్ కన్సర్న్స్ అంశంపై ప్రొఫెసర్ వీ.రవినాయుడు మార్గదర్శకత్వంలో ఈయన డాక్టరేట్ పొందినట్లు శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం.దామ్లా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్రప్రసాద్ ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## పెద్దకర్మ కార్యక్రమంలో ఎంపీపీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం తిరుపతినాయుడుపల్లి గ్రామ నాయుకులు నూతక్కి అంకయ్యానాయుడు తండ్రి ఇటీవల మృతి చెందడంతో బుధవారం పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ పీర్ల పార్థసారథి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,తేళ్ల శేఖర్ రెడ్డి, ఉగ్గుముడ్డి వేణురెడ్డి, ఒంటెర్ సుధీర్ రెడ్డి, పుట్టుపల్లి శ్రీను హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## ఉపాధి రికార్డులు సిద్ధం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** 18వ సామాజిక బృందం తనిఖీల్లో భాగంగా మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం పనుల రికార్డు లను సిద్ధం చేయాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. సామాజిక తనిఖీ బృందం అడిగిన రికార్డులన్ని త్వరితగతిన అప్పగించడంతో పనుల తనిఖీల్లో వారికి సహకరించాలని కోరారు. కాగా మండలంలో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో విధులు నిర్వహించిన కొందరు క్షేత్రసహాయకులు అధికారులకు రికార్డులు ఇవ్వకపోవడంతోపాటు తాము తనిఖీ బృందానికి సహకరించేదిలేదని తెగేసి చెబుతున్నారు. ప్రభుత్వం మారగానే తమను ఆకారణంగా విధుల నుంచి తొలగించారని, తామెందుకు సహకరించాలని అధికారులను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. సామాజిక తనిఖీ బృందం వచ్చి రోజులు గడుస్తున్నా వారికి పూర్తిస్థాయి రికార్డు అప్పగించకపోవడం, కొందర క్షేత్రసహాయకులు రికార్డులు ఇవ్వకపోవడంతో అధికారులు ఏమి చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ మైనారిటీ అధ్యక్షునిగా సందానీ బాషా



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ వైయస్సార్సీపి మైనారిటీ అధ్యక్షులుగా ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన సయ్యద్ సందాని బాషను నియమించడం జరిగింది. ఈ మేరకు రాష్ట్ర వైఎస్సార్ సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులుగా సయ్యద్ సందాని బాషను నియమించారు. ఈ మేరకు సందాని బాష ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు

# మెట్ట ప్రాంతంపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అధ్యక్షా.. ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలు కలవు. అందులో ఆరు మండలాలు పూర్తిగా వర్షాధారం పైనే ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తారు. నియోజకవర్గంలో ఉన్న ఏకైక జలాశయం పొన్నె బోయిన చెంచురామయ్య (గండిపాళెం) జలాశయం 1.88 టీఎంసీల నీటి సామర్థ్యం గల జలాశయంలో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో ప్రస్తుతం 0.7 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇటీవల జలాశయం పరిధిలోని 15 డిస్ట్రిబ్యూటరీల్లో సొంత నిధులు వెచ్చించి పూడిక తీసి ఆరుతడి పంటలకు సాగునీరు అందిస్తున్నాం. జలాశయానికి ప్రత్యేక ఖాతా కూడా లేదని, ఖాతా ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అలాగే నియోజకవర్గంలో 149 చెరువుల కింద సుమారు 55 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఏళ్ల తరబడి చెరువులు, తూములు, కాలువల మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో ఆయకట్టు భూములు బీళ్లుగా మారాయన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాగు నీటి సంఘాలను ఏర్పాటు చేశారు. చెరువుల అభివృద్ధికి అత్యవసర నిధులు మంజూరు చేస్తే తూములు, కాలువలకు మరమ్మత్తులు చేయించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు. గండిపాలెం ప్రాజెక్టు కు నీరు వెలుగొండ పూర్తి చేసి పెద్దిరెడ్డి పల్లి రిజర్వాయర్‌కు గండిపాలెంకు నీరు తీసుకువస్తే ఉదయగిరి నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని అసెంబ్లీ దృష్టికాకర్ల తీసుకొచ్చారని నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# రంగడి బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసి ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి బ్రహ్మోత్సవాలు మార్చి 9 నుండి 20వ తేది వరకు జరుగుతున్నందున దేవస్థానం వారు సంబంధిత శాఖ అధికారులతో బుధవారం సాయంత్రం 4 గంటలకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆర్‌డివో సన్నీ వంశి కృష్ణ, విజయ భాస్కర్ రెడ్డి, పి.సింధు ప్రియ, డిప్యూటీ సూపరింటెన్ డెంట్ ఆఫ్ పోలీస్, నెల్లూరు, ట్రాఫిక్ పోలీస్, రెవెన్యు డిపార్టుమెంట్, మునిసిపల్ డిపార్టుమెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీసు డిపార్టుమెంట్, నగరపాలక సంస్థ, మెడికల్ డిపార్టుమెంటు, విద్యుత్ శాఖ మరియు కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, దేవస్థాన చైర్మెన్ మంచికంటి శ్రీనివాసులు, రంగాచారి వెంకటేష్, బక్కమంతల వెంకయ్య యాదవ్, పొంగూరు సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు ఆర్‌డిఓ వంశి కృష్ణ వివిధ శాఖల అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సంబంధిత శాఖలు పనులు చేయమని ఆదేశించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 వీఎస్‌యూ

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ)లో నెహ్రూ యువ కేంద్రం, నెల్లూరు, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం యువతకు తమ ఆలోచనలు దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా వ్యక్తపరిచే వేదికగా ఉంటుందని పేర్కొన్నారు. 18 నుండి 25 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు ఇందులో పాల్గొనవచ్చు.

**ఎంపిక ప్రక్రియ :** ఆసక్తి గల అభ్యర్థులు 'మై భారత్' పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలి. వికసిత్ భారత్ పై ఒక నిమిషం వీడియో రూపొందించి, నెల్లూరు నోడల్ డిస్ట్రిక్ట్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150మంది యువతను ఎంపిక చేసి, 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' పై మౌఖికంగా 3నుంచి 4నిమిషాలు మాట్లాడే అవకాశం కల్పించనున్నారు. జ్యూరీ సభ్యుల పరిశీలనలో 10మంది రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్‌కు ఎంపికవుతారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురు ఎంపికై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జాతీయ స్థాయిలో తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశం పొందనున్నారు.

**ముఖ్య సమాచారం :** ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త : డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం (8187814140), నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి డాక్టర్ ఏ.మహేందర్ రెడ్డి (99635 33440) యువతీ, యువకులు ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# సచివాలయ సిబ్బందికి ముగిసిన శిక్షణా తరగతులు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు పంచాయతీలో బుధవారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు పంచాయితీ కార్యదర్శులకు హరిత రాయబారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావిలి డివిజన్ పంచాయతీ అధికారి రాధా మాధవిలత పాల్గొని వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్తను ఏ విధంగా సేకరించాలి, సేకరించినటువంటి చెత్తను ఏ విధంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వేరుచేసి దావారు కంపోస్టు ఎరువుగా మార్చాలి అనే దానిపై అధికారులకు శిక్షణను ఇచ్చారు. నాడెప్ తొట్లలో కంపోస్టు తయారీ, వర్మీ కంపోస్టు తయారీ, పశుపక్ష్యాదుల దహనవాటిక నిర్వహణతో పాటుగా గ్రీనరీ పెంచే విధానం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అల్లూరు మండలం విస్తరణ అధికారి పెంచల వీరేంద్ర, అల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.రజనీకాంత్ మండలం పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్, బోగోలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'కల్లూరు' పెద్దకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామ వైయస్సార్సీపీ నాయకులు, రాజవోలు సొసైటి మాజీ చైర్మన్ కల్లూరు ప్రభాకర్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో బుధవారం హసనాపురం గ్రామంలో పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి హాజరై కల్లూరు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి కుటుంబసభ్యులతో మేకపాటి మాట్లాడి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలిపారు అలాగే మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాలకు ఘన నివాళులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు, రాజీవ్‌రత్న అవార్డుగ్రహీత పెండ్యాల రామ్మోహన్‌రావు 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రతి మహిళ సమాజంలో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఐసీడీఎస్ సీడీపీవో సునీత పేర్కొన్నారు. బుధవారం స్థానిక సెయింట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షాను, తేజస్విని, రత్న, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని, రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ పేర్కొన్నారు. బుధవారం బోగోల మండలం చెంచులక్ష్మి పురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ కార్తీక్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ,సొసైటి, సివిల్ సప్లై శాఖల ఆధ్వర్యంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పుట్టి ధాన్యం రూ.19,780, క్వింటాకు రూ.2300 రూపాయల చొప్పున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటలలో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వంశీకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ భరత్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ ముంతాల వెంకయ్య, మండల వ్యవసాయ అధికారిని విజయలక్ష్మి, సీనియర్ నాయకులు పుచ్చకాయ రమేష్, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన ఐదు కుటుంబాలవారికి 10వేలరూపాయలవంతున 50వేలరూపాయలను శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మంగళవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నాన్న విషయం తెల్సిందే. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రారథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేల రూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతలత్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 14వవార్డుకు చెందిన షేక్ బీబీజాన్, ఆరికొండ రమణయ్య, 15వవార్డుకు చెందిన షేక్ అమీర్‌జాన్, 16వవార్డుకు చెందిన



పిడుగు వెంకటేష్, 23వవార్డుకు చెందిన మోపూరు నరసమ్మల కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున 50వేలరూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్ద్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అయోడిన్ శిక్షణా సదస్సు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం అయోగిన్ గురించి అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాన్ని సిడిపివో పి.సునీలత ప్రారంభించారు.ఐజిడి ఆధ్వర్యంలో ఆశీర్వాద్‌స్మార్ట్‌ప్రాజెక్టులో భాగంగా అయోడిన్ గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజులపాటు ఫ్రంట్‌లైన్ వర్కర్లకు ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేశామని సునీలత పేర్కొన్నారు. అయోడిన్ లోపం వలన కలిగెడి ఆరోగ్య లోపాలను గురించి ఆమె వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి కూడా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలో అయోగిన్‌లోపం ఉన్నవారిని గుర్తించి వారికి తగు జాగ్రత్తలు వివరించాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ పవన్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎం.రత్నమ్మ, ఎన్.నాగేశ్వరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరటంపాడు,బి.చిరువెళ్ళల్లో పొలంపిలుస్తోంది

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు, బోయల చిరువెళ్ళ గ్రామాలలో మండలవ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కిషోర్‌బాబు మాట్లాడుతూ ధాన్యంకొనుగోలు కేంద్రాగురించి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలో ప్రభుత్వం 11ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరులోని సిండికేట్‌ఫార్మర్స్‌సొసైటి, వెన్నవాడ పిఏసిఎస్, బట్టేపాడు పిఏసిఎస్‌ల ఆధ్వర్యంలో ఈకేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. రైతులు సాగుచేస్తున్న కెఎన్‌ఎం 1628, ఆర్‌ఎన్‌ఆర్ 15048, ఎన్‌ఎల్‌ఆర్ 34449 రకాల వరిధాన్యం గ్రేడ్1 రకం పుట్టి(850కెజిలు)కి 19720రూపాయలవంతున అమ్ముకునే వీలుంటుందని ఆయన పేర్కొన్నారు. ధాన్యంకొనుగోలులో నాణ్యతాప్రమాణాల గురించి ఆయన వివరించారు. రైతుల సందేహాలను నివృత్తిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కిషోర్‌బాబు కోరారు. ఈకార్యక్రమంలో విఏఏలు షేక్ యస్థాని, ఎం.శ్రావణి, కరటంపాడు, బి.చిరువెళ్ళ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు విద్యుత్‌శాఖలో నాలుగవవంతు సిబ్బంది కొరత

● ప్రభుత్వ బకాయిలు 50కోట్లు ● ప్రవేటు బకాయిలు 9.3కోట్లు ● పట్టించుకోని ప్రభుత్వాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్‌లో నాలుగవవంతు సిబ్బంది లేకుండా ఏళ్ళతరబడి కాలం గడిచిపోతుండగా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకొనకుండా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ డివిజన్‌లో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలున్నాయి. ఈఈ, డియిలు ఉండగా మిగతా క్యాడర్లలో మొత్తం 321మందికిగాను 237మంది పనిచేస్తుండగా 84ఖాళీలున్నాయి. ఈఖాళీలు ఈనాటివి కావు, దాదాపు దశాబ్దకాలంగా ఉన్నట్లుగా పరిశీలనలో వెల్లడవుతుంది. ఈరెండు నియోజకవర్గాల్లో విద్యుత్‌శాఖాపరంగా 9 సెక్షన్లున్నాయి. మొత్తం 11మంది ఏయిలకుగాను కేవలం ముగ్గురే పనిచేస్తుండగా 8ఖాళీలున్నాయి. ఐదుమంది జేఏవో పోస్టులకుగాను ఒక్కరు పనిచేస్తుండగా నాలుగు ఖాళీలున్నాయి. ఒక సీనియర్ అసిస్టెంట్, 7 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏఎల్‌ఎంపోస్టులు 38కుగాను 17మంది పనిచేస్తుండగా 21ఖాళీలున్నాయి. జెఎల్‌ఎం పోస్టులు 61కుగాను 23మంది పనిచేస్తుండగా 38ఖాళీలున్నాయి. గ్రేడ్2 జెఎల్‌ఎం పోస్టులు 84కాగా 79మంది పనిచేస్తుండగా ఐదు ఖాళీలున్నాయి. ప్రజలకు అత్యంత నిత్యావసరమైన విద్యుత్‌శాఖలో ఇంతమంది ఉద్యోగాల ఖాళీలుండగా అందరికి సక్రమంగా సేవలందించడం సాధ్యమా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది, అధికారులు సరే ఉన్నవారితోనే ఏదో కాలం గడిపేస్తున్నారు. కానీ సమృద్ధిగా దామాషాప్రకారం ఉద్యోగులు లేకుండా ఏళ్ళతరబడి ఖాళీలు పెట్టుకొని ఇంతటి ప్రాధాన్యతాశాఖలో ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే ఇన్ని ఖాళీలున్నా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదో అని పలువురు చర్చించుకుంటున్నారు. మరిఏమైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

**బకాయిలు 50.33కోట్లు :** ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్‌పరిధిలో విద్యుత్ బకాయిలు 50.33కోట్ల రూపాయలు పేరుకుపోయి ఉన్నాయి. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయన్నది అందరికీ తెల్సిందే. మొత్తం 50.33కోట్లరూపాయలు బకాయిలు కాగా ప్రభుత్వపరంగానే 40.9కోట్లరూపాయలు బకాయిలున్నాయని అధికారులు చెబుతున్నారు. అధికంగా పంచాయతీల, మున్సిపాలిటీల త్రాగునీటి పథకాలు, వీధిదీపాలతో అధికమొత్తంలో బకాయిలు పేరుకుపోయాయని, 49.9కోట్లరూపాయల బకాయిలుండగా ఇటీవల 9కోట్లు వసూలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఇక ఇంతపెద్దమొత్తం ఎప్పటికి వసూలు అవుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి. ప్రభుత్వమే పంచాయతీల త్రాగునీటిపథకాలు, వీధిదీపాలకు విద్యుత్ బిల్లులు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. అధికంగా గ్రామీణప్రాంత చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు తక్కువగా ఉంటాయని, ప్రభుత్వం ఈవిషయం ఆలోచించాలని, కూడా కోరుతున్నారు. ప్రవేటు వినియోగదారులకైతే నిర్ణీతగడువులోగా విద్యుత్‌బిల్లులు చెల్లించకుంటే విద్యుత్‌సరఫరా నిలిపివేస్తుంటారు. మరి అలాంటపుడు ఇంకా 9.3కోట్ల రూపాయల బకాయిలు ఆశ్చర్యకరంగా కన్పిస్తోంది, ఏదేమైనా ప్రభుత్వం పంచాయతీల విద్యుత్ బకాయిలు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలనేది పలువురి అభిప్రాయంగా ఉంది.

## రైతుల ఖాతాలో త్వరితగతిన డబ్బులు జమ

### రైతుసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి : ఏఓ శశిధర్

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ పేర్కొన్నారు. కోతకు సిద్ధంగా వున్న రైతులు వారి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి షెడులింగ్ చేయించుకొని కూపను పొందాలని ఆయన



తెలిపారు.అలాగే ఏ గ్రేడ్ రకం పుట్టికి 19720 రూ సాధారణ రకం పుట్టికి 19550 రూపాయలుగా ఉందన్నారు. మండలంలో 10 కేంద్రాలను ఏర్పాటు చేసి పౌరసరఫరాల సంస్థ వారు ధాన్యం కొనుగోలు చేస్తారని తెలిపారు. ధాన్యం డబ్బులు కూడా త్వరితగతిన రైతుల ఖాతాలో జమ చేస్తారని తెలిపారు నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉంటే తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు చేసుకుంటారని తెలిపారు.కావున రైతులు తక్కువ రేటుకు అమ్ముకోకుండా పీపీసీల ద్వారా అమ్ముకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులకు సూచించారు.

## సోమశిల జలాశయంలో మృతదేహం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయంలో బుధవారం ఓ యువకుడి మృతదేహం లభ్యమైంది. వివరాల్లోకెళితే అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి గ్రామానికి చెందిన బి.ప్రభాకర్ (30) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మూడు రోజులు క్రితం ఇంటి నుండి వెళ్లిన అతడు కనిపించకుండా



పోయాడు. కుటుంబీకులు మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే సోమశిల ప్రాజెక్టు లోతట్టున నీటిలో మృతదేహం గుర్తించిన జాలర్లు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు స్థానిక జాలర్ల సహాయంతో మృతదేహాన్ని నీటి నుండి వెలికి తీశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సోమశిల ఎస్‌ఐ అనూష తెలిపారు. పంచనామా అనంతరం గురువారం పోస్టుమార్టం చేయనున్నట్లు ఆమె తెలిపారు.

## సచివాలయాలు తనిఖీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ రూరల్ మండలంలోని వెల్లంటి, సౌత్ మోపూర్, ములుమూడి గ్రామాలలో సచివాలయాలను తనిఖీ చేశారు. వివిధ ప్రభుత్వ సర్వేల పురోగతిపై సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు 100శాతం పురోగతి సాధించుటకు సూచనలు జారీ చేశారు.

## పాలీసెట్ 2025 రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభం

### ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సుశీల్ కుమార్ ప్రియా

**కావలి, మేజర్‌న్యూస్ :** పాలిటెక్నిక్ పాలీసెట్ 2025 రాతపరీక్ష కో ఆర్డినేట్ సెంటర్లు మాత్రమే కాకుండా ఈ సంవత్సరం నెల్లూరు జిల్లాలో ఒక కౌన్సిలింగ్ సెంటర్‌ను కూడా వ్యవహరిస్తుందని కావలి పట్టణ పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రానికల్, అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ శాఖకు జాతీయ ప్రమాణాలు, (ఎన్‌డీఏ) గుర్తింపు లభించిందని, అలాగే ల్యాబ్ సౌకర్యాలు ఇతర సదుపాయాలు అధ్యాపకుల సామర్థ్యం, నైపుణ్యత ఫలితాలను పరిశీలించిన తరువాత ఈ గుర్తింపు ప్రభుత్వం నుండి లభించిందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుశీల్ కుమార్ ప్రియా తెలిపారు. రోజురోజుకు విద్యార్థులకు ఎన్నో సదుపాయాలు సమకూరుస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా చేరిన ప్రతి ఒక్కరికి కచ్చితంగా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వారు తెలిపారు. పాలిసెట్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు 9912983434, 83280 95743 అను నంబర్లను సంప్రదించవచ్చు లేదా ప్రత్యక్షంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రుద్రకోటకి వచ్చి అప్లికేషన్ డీటెయిల్స్ కూడా ఇవ్వవచ్చునని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు.

# కృష్ణ పట్నం పైపులైను అలైన్మెంట్ మార్చాల్సిందే

- గ్రామం మధ్య అనుమతించబోయేది లేదు
- భూ వినియోగపు హక్కు సేకరణ అభ్యంతరాల్లో గ్రామస్తులు డిమాండ్
- భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో వాగ్వాదం
- నాలుగు గ్రామాల రైతులతో అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమం రసాభస



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్టు కృష్ణపట్నం నుంచి హైదరాబాద్ వరకు నిర్మాణం చేస్తున్న పైపులైను ప్రాజెక్టుకు రూపొందించిన అలైన్మెంట్( కృష్ణపట్నం గ్రామాల మధ్య లేకుండా) మార్పు చేయాలని కృష్ణపట్నం గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రెవెన్యూ కార్యాలయం వద్ద పైపులైన్ ప్రాజెక్టు భూ వినియోగపు హక్కు సేకరణ అంశం పైన నాలుగు గ్రామాల రైతులతో అభ్యంతరాలు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రాజెక్టు అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు నిర్వర్తించారు. ముత్తుకూరు, కృష్ణపట్నం, మామిడిపూడి, పిడతా పోలూరు గ్రామ రైతులు హాజరు కావడం జరిగింది. ప్రాజెక్టు ఉన్నతాధికారి ప్రమోద్ భూ వినియోగపు హక్కు సేకరణ అభ్యంతరాల పైన మాట్లాడారు. కృష్ణపట్నం పైపులైన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చే విషయం పైన ముందు చర్చించి తర్వాత మాట్లాడాలని గ్రామస్తులు పట్టుబట్టారు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వానికి విన్నవించి ఉన్నామని తెలియజేశారు. కాసేపు ఈ సమస్య పైన చర్చ కొనసాగింది. అవైన్మెంట్ మార్పు అవకాశం ఉండకపోవచ్చు అని అధికారులు తెలియజేశారు. గ్రామాల దూరంగా పైపులైను రావాలని విరుద్ధంగా ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు. తదుపరి మూడు గ్రామాలకు సంబంధించి అభ్యంతరా స్వీకరణ జరిగింది. భూ వినియోగపు హక్కు సేకరణకు రైతులకు ఇస్తున్న పరిహారం పైన నివేదికను చదివి వినిపించారు. చదరపు అడుగుకు కేటాయించిన డబ్బులను గ్రామాల వారీగా చెప్పగా రైతులు వ్యత్యాసం ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో గందరగోళం వాతావరణం చోటు చేసుకున్నది. ఇష్టాను సారంగా ధర నిర్ణయిస్తే రైతుల పరిస్థితి ఏమిటి అని రైతులు అధికారులు ప్రశ్నిస్తూ నిలదీశారు. వినియోగిస్తున్న భూమిపై రైతులకు ఉన్న హక్కులు ఏమిటి అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని రైతులు అడగగా అధికారులు చెప్పిన సమాధానం సరిగా లేకపోవడంతో రైతులు అసహనం చూపారు. దీంతో అధికారులు ఏం చేయాలో అర్థం కాక మౌనం వహించినారు. అధికారులకు రైతులకు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం వల్ల ఈ కార్యక్రమం సక్సెస్ కాలేదు. జరిగిన విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని అధికారులు చెప్పి ముగించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ సర్వేపై అవగాహన కల్పించండి




▸ అదనపు కమిషనర్ వైఓ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను గుర్తించి వాటి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పరిశ్రమల వివరాలను నమోదు చేసేందుకు పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ విభాగం అధికారులకు అదనపు కమిషనర్ వైఓ నందన్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏ.కే నగర్ జిల్లా పారిశ్రామిక నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో బుధవారం ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ అధికారులతో అదనపు కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోనగర్ వుడ్ కాంప్లెక్స్ ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాలలో ఉన్న సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలను గుర్తించి సర్వేలలో వాటి వివరాలను నమోదు చేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పించేందుకు సర్వే ద్వారా చేపడుతున్న ప్రణాళికల వివరాలను, సర్వే ప్రాధాన్యతను పారిశ్రామికవేత్తలకు వివరించి నగరపాలక సంస్థ పరిధిలోని ఇతర పరిశ్రమల సమాచారాన్ని సేకరించాలని, సర్వే కార్యక్రమం 100శాతం విజయవంతంగా పూర్తయ్యేలా దోహదపడాలని సూచించారు. ఈ సమావేశంలో ఐఎల్ఎ కమిషనర్ బ్రహ్మయ్య, జిల్లా పారిశ్రామిక నైపుణ్య అభివృద్ధి కేంద్రం జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రైతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి కోరారు. ఈ మేరకు మండలంలోని పార్లపల్లి, విడవలూరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు నర్సోజి తో కలిసి ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని రైతులు విక్రయించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఏ గ్రేడ్ ధాన్యం పుట్టుకు 19720 రూపాయలను మద్దతు ధర కింద ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. కాబట్టి రైతులు నిబంధనలను పాటించి వారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు సుజాత, మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, రైతులు మాతూరు శ్రీనివాసులరెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళంమెత్తిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ ఇవ్వాలనే సిద్ధాంతాలతో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఎమ్మెల్యేకావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2019-24లో వైసీపీ ప్రభుత్వం ఒక సెంటు ఇంటి పేరుతో నాణ్యతలేని నాసిరకం ఇల్లులు నిర్మించి అది కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజురు చేయాలనీ కోరారు. ప్రస్తుత స్కీంలో ఒక కాలనికి రూ. 2.50 లక్షలు ఎస్టీలకు అదనంగా 75వేల రూపాయలు, ఎస్సీ, బీసీలకు అదనంగా 50వేల రూపాయలు ఇస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పడం చాలా శుభ పరిణామం అన్నారు. గతంలో అధికారులు టార్గెట్ కోసం బేస్ మట్టం కూడా నిర్మించుకున్నారని సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. అలాంటి వారినందరిని కూడా గుర్తించి ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో నిర్మిస్తున్న కొత్త స్కీంలో వారి పేర్లు కూడా చేర్చాలని ప్రభుత్వని కోరారు.

# మూలస్థానేశ్వరునికి ఏకాంతసేవ





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామి వారికి ఏకాంత సేవ అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ వేడుక చూడడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. భక్తులకు దేవస్తానం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ వేడుకలు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, ఆలయ సిబ్బంది ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.